# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

సంచిక : 398 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 29-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే
- ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్ మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం

-మిగతా 2 లో



## కేంద్ర ఉద్యోగులకు డీఏ 2 శాతం పెంపు


### పెంపునకు క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం), పింఛన్‌దారులకు డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్)ను 2 శాతం పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో జనవరి 1 నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) రేటు 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ప్రతి సంవత్సరం రూ. 6,614.04 కోట్ల మేరకు భారం పడుతుంది.

-మిగతా 2 లో

## భావస్వేచ్ఛను గౌరవించాల్సిందే

- అభిప్రాయాల వ్యక్తీకరణ ప్రజాస్వామిక హక్కు ఎందరు వ్యతిరేకించినా.. దాన్ని గౌరవించాల్సిందే
- నచ్చని అభిప్రాయాలను ప్రతివాదనలతో ఎదుర్కోవాలి అంతేగానీ.. అణచివేతతో ఎదుర్కోవడం సబబు కాదు
- ప్రాథమిక హక్కులను రక్షించడం కోర్టులు, పోలీసుల విధి భావ ప్రకటన స్వేచ్ఛపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో

-మిగతా 2 లో

## మయన్మార్,థాయిలాండ్ లో భూకంపం

- భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం
- 300కు పైగా గాయపడ్డారని సమాచారం
- రిక్టర్ స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో నిమిషాల వ్యవధిలోనే రెండు బలమైన ప్రకంపనాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

న్యూఢిల్లీమార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారని, 300 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపున్నారు. థాయిలాండ్

-మిగతా 2 లో





## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

- అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్
- పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి
- ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు.

-మిగతా 2 లో



## మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

### కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు

హైదరాబాద్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

-మిగతా 2 లో

## ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీ..



- 200 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీ..
- మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
200 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీని నిర్మిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఉగాది తర్వాత మహేశ్వరంలో ఏఐ సిటీ నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్టు తెలిపారు. హైటెక్ సిటీలోని ఐటీసీ కోహినూర్‌లో శుక్రవారం క్లియర్ టెల్లిజెన్స్ ఇండియా డెలివరీ అండ్ ఆపరేషన్స్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు.భావితరాల అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను ప్రారంభించామని, త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లోనూ ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు




## అర్హులందరికీ రేషన్ కార్డులు.. సన్నబియ్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి

నల్లగొండ,మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం

-మిగతా 2 లో



## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

### వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

న్యూఢిల్లీ, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిధ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది.

-మిగతా 2 లో

# మయన్మార్,థాయిలాండ్ లో భూకంపం

(మొదటి తరువాయి)

రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు- యుఎస్‌జిఎస్ తెలియజేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించిందని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతావాద సాయం అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు-, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రితెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు. కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు- సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ము ధూళి వ్యాపించగా, జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూ ఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి పరుగులు పెట్టారు. భారీ భవంతులపైన ఉన్న స్విమ్మింగ్ ఫూల్స్ నుంచి జలధారలు కిందికి రావడం కనిపించింది. పలు చోట్ల శిథిలాల నుంచి రక్షించమని ఆర్తనాదాలు వినిపించాయి. బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు

# భావస్వేచ్ఛను గౌరవించాల్సిందే

(మొదటి తరువాయి)

ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ- వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు



వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు. కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

# మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

(మొదటి తరువాయి)

రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్‌ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్‌ఎంఆర్, ఎల్‌అండ్‌టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్‌అండ్‌టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

(మొదటి తరువాయి)



అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

(మొదటి తరువాయి)

రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్‌ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు.

# సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

(మొదటి తరువాయి)

పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు.

# కేంద్ర ఉద్యోగులకు డీఏ 2 శాతం పెంపు

(మొదటి తరువాయి)

కేంద్ర ప్రభుత్వంలోని సుమారు 48.66 లక్షల మంది ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పింఛనుదారులకు ప్రయోజనం చేకూరుతుంది. ఏడో వేతన సంఘం ఆమోదించిన సూత్రానికి అనుగుణంగా ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పోషక ఆధారిత పీఅండ్‌కే ఎరువులకు సబ్సిడీ మంజూరు చేస్తూ కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. రూ.37,216 కోట్లు మంజూరు చేయనుంది. న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ పథకం కింద 28 రకాల పోషక ఆధారిత ఎరువుల గరిష్ట చిల్లర ధరను తయారీదారులు, దిగుమతిదారులు తగినంత స్థాయిలో నిర్ణయించేందుకు అనుమతి ఇచ్చింది. 2025 ఖరీఫ్ సీజన్‌లో (2025 ఏప్రిల్ 1 నుంచి 2025 సెప్టెంబర్ 30 వరకు) ఫాస్పరస్ అండ్ పొటాషియం (పీఅండ్‌కే) ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ (ఎన్‌బీఎస్) రేట్లను మంత్రివర్గం ఆమోదించింది. ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడానికి ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ వ్యవస్థలో భారీ పెట్టుబడులను (ప్రపంచ/దేశీయ) ఆకర్షించడంతో బలమైన వ్యవస్థను అభివృద్ధి చేయడంలో సహాయపడే పథకమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రూ.59,350 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో రూ.4,56,500 కోట్ల విలువైన ఉత్పత్తుల ఉత్పత్తికి అవకాశం ఉంటుందని పేర్కొంది. 91,600 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపింది. బీహార్‌లో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్‌ఎఎం)లో 4-లేన్ గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ పాట్నా-అర్రా-ససారాం కారిడార్ (ఎన్‌హెచ్-119ఎ) (120.10 కిలో మీటర్ల) నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బీహార్‌లోని కోసి మెచి ఇంట్రా-స్టేట్ లింక్ ప్రాజెక్ట్‌ను ప్రధాని కృషి సించాయి యోజన- యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రామ్ (పీఎంకెఎస్‌వై-ఏఐబీపీ) కింద చేర్చడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.6,282.32 కోట్లు, ఇందులో బీహార్‌కు కేంద్ర సహాయం రూ.3,652.56 కోట్లు ఉంటుంది.

# అర్హులందరికీ రేషన్ కార్డులు.. సన్నబియ్యం

(మొదటి తరువాయి)

పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు- ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.

# అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన మస్తాన్



**అచ్చంపేట, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన లాయర్ సూర్య పెల్లి మస్తాన్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు చింతల రాజగోపాల్, కాంగ్రెస్ సేవాదళ్ తాలూకా అధ్యక్షుడు జగదీశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజు ముత్యాలు, సీనియర్ నాయకులు భరత్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదారం గ్రామంలో చెరువు పోలిక పనుల పరిశీలించిన అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి




**ఊరుకొండ, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలో చెరువు పోలిక తీత పనులను నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనాన్ని పాటిస్తూ, ఆడ-మగ తేడా లేకుండా కూలీలకు సమానంగా పారితోషికం అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు కొలతల ప్రకారం కృషి చేసిన వారికి ?300 కూలి చెల్లించే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు హాజరు నమోదు తప్పక చేయాలని కూలీలకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణను పరిశీలించి, చేపట్టిన పనులను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి తో పాటు, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీఓ నరసింహ, ఏపీఓ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి రోజా, టిఏ కృష్ణయ్య, ఎఫ్ఏ, మరియు పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం



**తలకొండపల్లి, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండల కేంద్రంలో రాజీవ్ యువ వికాసం పథకంపై సర్టిఫికెట్ జారీ సమస్యలతో యువత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ మరియు మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్, ఇంటర్నెట్ సమస్యలతో దరఖాస్తు ప్రక్రియకు అంతరాయం కలిగిందని తెలిపారు. 32 గ్రామ పంచాయతీల నుంచి యువత ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని సమస్యలను పరిష్కరించమని కోరారు. ఈ సందర్భంగా, సకాలంలో కులం, ఆదాయ సర్టిఫికెట్లు అందించి, పథకాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ జ్ఞాపకార్థం చలివేంద్ర ప్రారంభం



**కడ్తాల, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో కీర్తిశేషులు లక్ష్మమ్మ జ్ఞాపకార్థంతో చలివేంద్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. చలివేంద్రాన్ని ప్రారంభించడానికి ముందు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. అనంతరం, ఈ కార్యక్రమాన్ని కొప్పు లింగయ్య మరియు వసంత దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. సమాజానికి సేవచేయడం మరియు ప్రజలకు తాగునీటి సదుపాయాన్ని అందించడం ప్రధాన లక్ష్యమని, లక్ష్మమ్మ జ్ఞాపకార్థంతో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని కొప్పు కృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్, కడ్తాల మాజీ సర్పంచ్ ఎల్లాన్ రెడ్డి, యువజన సంఘాల నాయకులు ఎర్రోళ్ల రాఘవేందర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ - ఆత్మగౌరవానికి ఆవిర్భావం, అభివృద్ధికి మార్గదర్శి





తెలుగు ప్రజల గౌరవం, ప్రజాస్వామ్య రక్షణ, అభివృద్ధి ప్రగతి అనే మూడు మహత్తర లక్ష్యాలతో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భవించింది. రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీది ఒక విప్లవాత్మక ప్రయాణం. 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు (ఎన్.టి.ఆర్) "తెలుగు ప్రజల ఆత్మగౌరవం" కోసం ఈ పార్టీని స్థాపించి, భారత రాజకీయాల్లో స్థానిక పార్టీలు కూడా జాతీయ స్థాయిలో ప్రభావాన్ని చూపగలవని నిరూపించారు.

**ఎందుకు ఏర్పడింది తెలుగుదేశం పార్టీ?**
1980వ దశకంలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అహంకార పాలన, రైతుల సమస్యలు, పేదల కష్టాలు ప్రభుత్వం దృష్టికి రాని పరిస్థితి నెలకొంది. "తెలుగు ప్రజలకు తమ స్వంత గౌరవం ఉండాలి, పాలనలో ప్రజలకు ప్రాముఖ్యత ఇవ్వాలి" అనే ఆలోచనతో ఎన్.టి.ఆర్ రాజకీయాల్లోకి ప్రవేశించారు. ప్రజాస్వామ్య విలువలు కోల్పోతున్న సమయంలో ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఆయన సమానత్వానికి నూతన వేదిక ఏర్పాటు చేశారు.
1982లో పార్టీ స్థాపించిన ఏడాదిలోనే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో తుఫానులా దూసుకెళ్లి 1983 అసెంబ్లీ ఎన్నికల్లో విజయభేరీ మోగించిన తొలి ప్రాంతీయ పార్టీగా చరిత్ర సృష్టించింది.

**తెలుగుదేశం పార్టీ విశిష్టతలు-దేశంలోనే తొలి ప్రగతిశీల విధానాలు**
తెలుగుదేశం పార్టీ తన తొలి పాలనా కాలంలోనే ప్రజలకు ఉపయోగపడే అనేక విప్లవాత్మక కార్యక్రమాలు ప్రారంభించింది. ఇవి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను మాత్రమే కాకుండా దేశ రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేశాయి.
=**రూ. 2 కిలో బియ్యం పథకం** - పేదలకు నిత్యావసరాలను చౌకగా అందించే సాహసోపేతమైన చర్య.
=**ఉచిత విద్య మరియు వైద్యం** - అన్ని వర్గాలకు విద్యను అందుబాటులోకి తేవడం, పేదలకు ఉచిత వైద్య సేవలు.
=**ఎన్నికల ప్రణాళికలో స్పష్టత** - అధికారంలోకి రాకముందే స్పష్టమైన మేనిఫెస్టో ద్వారా ప్రజల హక్కులకు హామీ ఇవ్వడం.
=**ఆన్‌లైన్ పరిపాలనకు నాంది** - దేశంలో మొట్టమొదటిగా ప్రభుత్వ సేవలను డిజిటల్ విధానానికి మార్చిన పార్టీ.
=**స్థానిక సంస్థలకు బలం** - పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేయడం.
=ఎమ్మెల్యే కొనుగోలు వ్యతిరేకంగా ఉద్యమం - ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ఎమ్ఎల్ఏ ఎలాగ్జిమేషన్ వ్యతిరేకంగా పోరాడటం.

**నారా చంద్రబాబు నాయుడు - అభివృద్ధికి కొత్తదిశ**
1995లో నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని చేపట్టారు. ఆయన ఆధునిక దృక్పథం, అభివృద్ధి ఆలోచన రాష్ట్రాన్ని ఆర్థిక, సాంకేతిక, సామాజిక రంగాల్లో ముందుకు నడిపింది.
= హైటెక్ సిటీ - హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్ గా మార్చి, దేశంలోనే మొదటి సిలికాన్ వాలీగా అభివృద్ధి చేశారు.
=పోలవరం ప్రాజెక్టు - ఆంధ్రప్రదేశ్‌కు జలసిరిగా నిలిచేలా దేశంలోనే అతి పెద్ద సాగునీటి ప్రాజెక్టు ప్రారంభించారు.
=సమగ్ర గ్రామీణాభివృద్ధి - గ్రామాల అభివృద్ధికి జన్మభూమి కార్యక్రమం ద్వారా సమగ్ర చర్యలు చేపట్టారు.
=అమరావతి రాజధాని - ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం భవిష్యత్ తరాలకు దిశా నిర్దేశం చేసేలా ప్రపంచ నకారాల్లో నిలిచే రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**జాతీయ రాజకీయాల్లో తెలుగుదేశం పాత్ర**
తెలుగుదేశం పార్టీ కేవలం రాష్ట్రస్థాయిలోనే కాదు, జాతీయ రాజకీయాల్లో కూడా బలమైన శక్తిగా ఎదిగింది.
= 1984లో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా నిలిచిన తొలి ప్రాంతీయ పార్టీ.
= కేంద్ర ప్రభుత్వాలపై ప్రభావం చూపించిన ప్రాంతీయ శక్తి.
=యునైటెడ్ ఫ్రంట్, నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (NDA) లో కీలక పాత్ర.

**ఆంధ్రప్రదేశ్ విభజన- తెలుగుదేశం పోరాటం**
2014లో ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కీలకంగా వ్యవహరించింది. విభజన వల్ల నష్టపోయిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించింది.
=**అమరావతి రాజధాని నిర్మాణం** - ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి.
=**విశాఖపట్నం పరిశ్రమలు** - ప్రత్యేక పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాల పెంపుదల.
=**రాయలసీమ అభివృద్ధి ప్రణాళిక** - అభివృద్ధి చెందని ప్రాంతాల కోసం ప్రత్యేక నిధులు.

**తెలుగుదేశం పార్టీ - ప్రజాస్వామ్యానికి సంకేతం**
తెలుగుదేశం పార్టీ తన 42 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో అవరోధాలను దాటి ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిబద్ధతతో ముందుకు సాగింది. ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతం నేటికీ తెలుగుదేశం పార్టీ పునాది.
=**సమానత్వం, సమగ్ర అభివృద్ధి లక్ష్యం.**
=**తెలుగు ప్రజల గౌరవానికి అండగా.**
=**ప్రజాస్వామ్య రక్షణకు కృషి.**

**తెలుగుదేశం నుండి తెలంగాణకు సీఎం గా ఎదిగిన నేతలు**
తెలుగుదేశం పార్టీ నుంచి తెలంగాణ రాజకీయాల్లో పుట్టిన అనేక నేతలు తమ నాయకత్వాన్ని చూపారు. తెలంగాణలో ముఖ్యమంత్రులుగా ఎదిగిన నేతల్లో టీడీపీ బలోపేతం చేసిన వారికి విశేష స్థానం ఉంది:
కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) - తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించడానికి ముందుగా ఆయన తెలుగుదేశం పార్టీలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. టీడీపీ మద్దతుతో తన నాయకత్వ గుణాలను మెరుగుపర్చుకుని తర్వాత తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం ఆ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.
ఎనుముల రేవంత్ రెడ్డి - తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీ కార్మాగారంలోనే నాయకుడిగా ఎదిగి తిరుగులేని నాయకుడుగా రాటుతెలడం విశేషం.
తెలంగాణ ముఖ్యమంత్రిలే కాకుండా ఇరువురు ముఖ్యమంత్రుల క్యాబినెట్ మంత్రులు సైతం అత్యధిక భాగం తెలుగుదేశం పార్టీలో నాయకులుగా ఎదిగిన వారే ఉండడం విశేషం.

**తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం - ప్రజా ఉద్యమానికి పండుగ**
ఈ రోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం కేవలం ఒక రాజకీయ పార్టీ పుట్టినరోజు మాత్రమే కాదు. ఇది తెలుగు ప్రజల గౌరవాన్ని, అభివృద్ధిని, ప్రజాస్వామ్యాన్ని సంబరంగా జరుపుకునే రోజు.

**"ఆత్మగౌరవానికి నిలయం - అభివృద్ధికి మార్గదర్శి - తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు!"**

వ్యాసకర్త
కండె వెంకట్



# సర్పంచుల సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమం



**వెల్దండ, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బొల్లంపల్లి మాజీ సర్పంచ్ ఉప్పు అపర్ణ తిరుమల రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీవ్రంగా విమర్శిస్తూ, సర్పంచులపై గౌరవం లేమిని ఆరోపించారు. తెలంగాణ సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడు లక్ష్మీ నరసింహారెడ్డి పిలుపు మేరకు సర్పంచుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ, గ్రామాల్లో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు. ఉప్పు అపర్ణ తిరుమల రావు మాట్లాడుతూ, సర్పంచుల పదవీకాలం పూర్తై ఏడాది దాటినా ఇప్పటిదాకా ఎన్నికలు నిర్వహించకపోవడం దురదృష్టకరమని, గత ముఖ్యమంత్రులు ఇలాంటి నిర్ణయాలు ఎన్నడూ తీసుకోలేదని పేర్కొన్నారు. సర్పంచులు లేకుండా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు అనుకున్న విధంగా వ్యవహరిస్తూ, పారిశుద్ధ్యానికి, త్రాగునీటి సమస్యలకు సరైన పరిష్కారం లేకుండా ప్రజలను అపరిష్కృత సమస్యలతో సతమతం చేస్తున్నారని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు త్వరగా జరపడం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదం చేయాలని ఉప్పు అపర్ణ తిరుమల రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, అలాగే ఈ సమస్యలు పరిష్కరించకపోతే పోస్ట్ కార్డు ఉద్యమంతో పాటు మరిన్ని ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంప వెంకటేష్ గుప్త, ఉమామహేష్, హరినాథ్ రావు, శ్రీనివాస్, సహదేవరెడ్డి, బాబు, ఇమామ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో సాధారణ ప్రజలకు తమ సేవలను అందించడంలో సర్పంచుల పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమని వారు అభిప్రాయపడ్డారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన భూదాన్ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రవరం యాదగిరి



**హైదరాబాద్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎన్‌టిఆర్ భవన్‌లో నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన భూదాన్ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రవరం యాదగిరి, మాజీ ఎమ్మెల్యే మరియు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సింహులు యాదగిరికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కీలక పాత్ర పోషించిందని, బడుగు, బలహీన వర్గాలకు వేదికగా నిలిచిందని నర్సింహులు పేర్కొన్నారు. పటేల్-పట్వారీ వ్యవస్థను ఎన్‌టిఆర్ ఒక్క కలం పోటుతో రద్దు చేసి సామాన్య ప్రజలకు స్వాతంత్ర్యాన్ని అందించారని గుర్తుచేశారు. రూ.2 కి.లో బియ్యం, పక్కా గృహాలు, మహిళలకు ఆస్తిలో హక్కు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్‌లు వంటి వినూత్న కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ అమలు చేసిందని, ఇవి దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పని చేసిన నాయకులకు, ముఖ్యంగా యువతకు, పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నిద్ర సందీప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పంచాంగం 29/3/2025 శనివారం



సూర్యోదయం & సూర్యాస్తమయం:
సూర్యోదయం: 6:15
సూర్యాస్తమయం: 6:25
తిథి:
అమావాస్య - సాయంత్రం 5:06 నుండి మార్చి 30 రాత్రి 7:00 వరకు
నక్షత్రం:
ఉత్తరాభాద్ర -సాయంత్రం 5:14 నుండి మార్చి 30 రాత్రి 7:49 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: ఉదయం 9:18 నుండి 10:48 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:50 నుండి 3:21 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 6:15 నుండి 7:04 వరకు
ఉదయం 7:04 నుండి 7:53 వరకు
వర్జ్యం: రాత్రి 8:25 నుండి 10:12 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:57 నుండి 12:47 వరకు
అమృతకాలం: ఉదయం 6:15 నుండి 7:59 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:35 నుండి 5:24 వరకు

## రాగి అంబలి కేంద్రాన్ని సందర్శించిన డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ లు



**కడ్తాల్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో పి డి జి కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి పర్యవేక్షణ ఏర్పాటు చేసిన రాగి జావా అంబలి కేంద్రాన్ని శుక్రవారం డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ లు యాదయ్య, జంగయ్య, లోకేష్, హరిచంద్, తులసి రామ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వినోద్ లతో సందర్శించారు. 150 రోజుల పాటు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాగి పిండిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంబలి కేంద్రం ఏర్పాటు చేసి ఈరోజుతో 50 రోజులు పూర్తవుతున్న సందర్భంగా బాటసారులకు రాగిజావ అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాటసారులు, ప్రయాణికులకు రాగిజావను పంపిణీ చేశారు. గుప్త మాట్లాడుతూ కడ్తాల్ లో ఏర్పాటు చేసే అంబలి కేంద్రానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున 150 రోజులపాటు రాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వేసవిలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన రాగి జావా కేంద్రం వారు చేస్తున్న సేవలకు నిదర్శనం అని అన్నారు. అంబలి కేంద్రానికి సహకరిస్తున్న దాతలు అందరికీ ఆయన అభినందించారు. ప్రతిరోజు 400 మందికి పైగా బాటసారులకు రాగి జావా అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ అంజి శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నాణ్యత ముఖ్యం

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-"పై ఎలక్ట్రానిక్" షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే
-ల్యాప్ టాప్ ను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే శంకర్



**షాద్ నగర్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విలువైన ఎలక్ట్రానిక్ పరికరాల కోసం దూరం వెళ్లకుండా షాద్ నగర్ పట్టణంలోని కనివిని ఎరుగని రీతిలో షోరూంను ప్రారంభించడం విశేషమని, మంచి నాణ్యత ప్రమాణాలు పాటించి ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలకు అందజేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పై ఎలక్ట్రానిక్ షోరూమ్ ను ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. షోరూం అధినేత రాజ్ కుమార్ తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తన వ్యక్తిగత కార్యదర్శి కాంగ్రెస్ కార్యకర్త అశోక్ కుమార్తె కోసం ఒక ల్యాప్టాప్ ను కొనుగోలు చేసినట్లు తెలిపారు. పట్టణంలో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాల విక్రయాల కోసం పెద్ద ఎత్తున షోరూం ప్రారంభించడం విశేషం అన్నారు. ప్రతి చిన్న వస్తువు కోసం హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని షాప్ నిర్వాహకుడు రాజ్ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కు షాప్ నిర్వాహకుడు మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి రఘునాయక్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, అగ్గనూర్ బస్వం, కేకే కృష్ణ, లింగారెడ్డిగూడెం అశోక్, దిలీప్, ముబారక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లి మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**గుడిపల్లి, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గుడిపల్లి మండలకేంద్రంలో చలివేంద్రం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం కోసం నిర్వహించిన ఈ చలివేంద్రం కార్యక్రమం స్థానికుల మధ్య విశేష ఆసక్తిని రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల MPDO , తహశీల్దార్, MEO , పంచాయతీ కార్యదర్శి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, మండల ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్యతలో ఒకటని తెలిపారు. చలివేంద్రం ప్రారంభం స్థానికంగా మంచి స్పందన తెచ్చుకుంది. గ్రామస్తులు ఈ కార్యానికి ధన్యవాదాలు తెలుపుతూ, సంబంధిత అధికారులను ప్రశంసించారు.

## పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలి




**మీర్పేట్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని మీర్పేట్ బిజెపి అధ్యక్షులు పసునూరు బిక్షపతి చారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజు శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి పాల్గొని వారికీ పూలమాల వేసి మద్దతు తెలియజేశారు,ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాల్సిందిగా కోరారు,ఈ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి ప్రజలు ఎక్కడో మారుమూల ప్రాంతంలో నుంచి వచ్చి కష్టపడి పని చేసుకుంటూ జీవనోపాధి కోసం వలస వచ్చినటువంటి ప్రజలు పని చేస్తేగానే డొక్కాడనటువంటి ప్రజల వెన్నుముక విరిచేటట్టుగా పన్నులు పెంచడం అనేది శుభ పరిణామం కాదని, కాంగ్రెస్ పార్టీ చెప్పేటువంటి ప్రజా పాలన ఇదేనా అని ప్రశ్నించారు, ఇంటి పన్నును పెంచడం అనేది చాలా శోచనీయమైనటువంటి చర్యగా భావిస్తున్నాం అని,ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పుకుంటూ పేదలను దోచుకునే పరిస్థితికి వచ్చింది కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు అధికారుల నిర్లక్ష్యమా లేకపోతే ప్రభుత్వమే ఈ విధంగా పన్నులను పెంచి ప్రజల యొక్క నడ్డి విరిచే కార్యక్రమమా ఆలోచించాలి అంటూ, వెంటనే మీర్పేట్ పరిధిలో పెంచినటువంటి ఇంటి పన్నులనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పెంచినటువంటి పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**కడ్తాల్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల మండల కేంద్రంలో సేవాలాల్ కడ్తాల్ రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జర్పుల లక్పతి నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బంజారాల (గోర్ బోలి) భాషను ఎనిమిదవ షెడ్యూల్లో గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమ నాయక్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చ నాయక్, సేవాలాల్ సేవా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఆమనగల్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, హీరా నాయక్, రాజు నాయక్, అశోక్, యాదయ్య, లక్ష్మయ్య, రాజేందర్, ఇమ్రాన్, శేఖర్, శీను, సక్రు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఇఫ్తార్ విందులు



**కడ్తాల్,మార్చి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హిందూ ముస్లింల ఐక్యతతో పాటు మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శుక్రవారం కడ్తాల పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా గౌస్ భాయ్ అయ్యప్ప గురు స్వాములకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం ఇస్తా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ ప్రాంతంలో హిందూ ముస్లిం అన్నదమ్ముల వలె కలిసి ఉండి ఒకరి పండుగలకు ఒకరు పిలుచుకుంటూ సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడుతుంటారని గుర్తు చేశారు. అనంతరం అయ్యప్ప గురుస్వాములైన భీమ్, విజయ్, శ్రీశైలం, బిక్యా నాయక్, శ్రీను, జగత్ రెడ్డి లకు గౌస్ భాయ్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ వార్డు మెంబర్ నరేందర్ రెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు రఘు, ఉపాధ్యక్షుడు జావిద్, బి ఆర్ ఎస్ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు ఇర్షాద్ నాయకులు ఖలేద్, మహేష్, సురేష్, శ్రీకాంత్, గోపి, శ్రీను తదితరు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లోజు ఆచారి



**హైదరాబాద్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్ష పదవికి పోటీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మాజీ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి తనకు ఈ పదవికి అవకాశం ఇవ్వాలని బీజేపీ హైకమాండ్‌ను కోరారు. రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న తన సేవలను గుర్తించి, అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఇటీవల ఢిల్లీలో కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాష్ట్ర అధ్యక్ష పదవికి తన పేరు పరిశీలనలో ఉండగా, బండి సంజయ్‌ను కలిసి మాట్లాడటం పలు అనుమానాలకు తావిస్తున్నది. తెలంగాణ బీజేపీలో కొత్త అధ్యక్షుడిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారన్న విషయంపై పార్టీ హైకమాండ్ త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఈ నేపథ్యంలో తల్లోజు ఆచారి తన పేరును పరిశీలించాలని కోరడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## జ్ఞానిజైల్ సింగ్ నగర్ నివాసి బి.ఎల్లప్ప కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...



**ఫిలింనగర్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ డివిజన్ లోని జ్ఞానిజైల్ సింగ్ నగర్ నివాసి బి.ఎల్లప్ప గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. వారి ఆర్థికపరిస్థితి దృష్ట్యా ఎమ్మెల్యే దానం నాగేందర్ సహాయంతో సీఎం సహాయ నిధి నుండి వారికి చెక్కుని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ , సీనియర్ నాయకులు ఆకుల రాజు, బాలస్వామి, ఆంజనేయులు, బొదాసు నాగార్జున పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శం శ్రీరామచంద్రుడు

-విశ్వహిందూ పరిషత్ నేత బండారు రమేష్
- ఏప్రిల్ 6న షాద్ నగర్ లొ శ్రీరామ శోభాయాత్ర
- శోభాయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
-హిందూ వాహిని ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమానికి ప్రముఖులు
- హిందు వాహిని ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 6వ తేదీన శ్రీరామనవమి పర్వదినాన సాయంత్రం 4 గంటలకు శ్రీరామ శోభాయాత్ర
-శోభయాత్ర గొప్ప కార్యక్రమం
- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- శ్రీరామచంద్రుడు అందరివాడు
- పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- హిందువులారా తరలిరండి - అందే బాబయ్య




**షాద్ నగర్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అందరికీ ఆదర్శం శ్రీరామచంద్రుడని ఆయన రామపాలన స్ఫూర్తితో హిందూ బంధువులు ఏకమై ఐక్యత చాటాలని విశ్వహిందూ పరిషత్ నేత బండారు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప సమావేశ మందిరంలో హిందు వాహిని అధ్యక్షుడు గుడాల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, యువనేత చెట్ల వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 6న సాయంత్రం నాలుగు గంటలకు శోభాయాత్ర కార్యక్రమం ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున దిగ్విజయవంతం చేయాలని బండారు రమేష్ పిలుపునిచ్చారు.

**శోభయాత్ర గొప్ప కార్యక్రమం - ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**
శోభాయాత్ర ఒక గొప్ప కార్యక్రమమని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియాతో అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నవీన్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆదర్శ పాలనను అందించి రామరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యుగపురుషుడు శ్రీరామచంద్రుడని ఆయన చూపించిన మార్గం పాలన దిశా నిర్దేశం అందరికీ శిరోధార్యం కావాలని నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని హిందూ బంధువులు అందరూ పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**శ్రీరామచంద్రుడు అందరివాడు - పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**
శ్రీరామచంద్రుడు అందరివాడని కుల మతాలకు అతీతంగా ప్రజలను తన కన్న బిడ్డల పాలించిన మహనీయుడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ సభకు హాజరైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీరామచంద్రుడి ప్రతి అంశం ఈ సమాజానికి ఆదర్శమని, రామరాజ్యాన్ని స్థాపించి నిష్పక్షపాతంగా పాలించి ప్రజలను రంజింపజేసిన ఏకైక లోకనాయకుడు శ్రీరామచంద్రులని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**హిందువులారా తరలిరండి - అందే బాబయ్య**
శ్రీరామనవమి శోభాయాత్ర స్ఫూర్తితో హిందువు సోదరులంతా ఐకమత్యంగా తరలిరావాలని యాత్రను దిగ్విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య పిలుపునిచ్చారు. పోస్టర్ విడుదల కార్యక్రమానికి హాజరైన బాబయ్య మాట్లాడుతూ
శోభాయాత్ర ఏప్రిల్ 6న సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కాబోతుందని ప్రతి హిందూ సోదరుడు ఈ కార్యక్రమానికి తరలివచ్చి ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి రమేష్ అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అగ్గనూరు విశ్వం చెట్ల వెంకటేష్ హిందూ వాహిని అధ్యక్షుడు ,గుడాల రమేష్, అమ్మాపురం శేఖర్ గౌడ్ విశ్వహిందూ పరిషత్ నాయకులు మఠం రాచయ్య, మల్చాలం మురళి, హరి భూషణ్ ,క్యామ మహేష్,మంగ శ్రీశైలం ,శ్రవణ్, సాయి గౌడ్, కాసోజీ శివ, శివశంకర్, అమ్ములు, మ్యాడమోని మధు,చెరకు శివ,రాజు, శ్రీనాథ్, కిరణ్ గౌడ్, అజయ్, ప్యాట అశోక్, మోహన్ సింగ్, కుడుములు బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్, విశ్వం, బస్వం, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యలో నాణ్యతను పెంచుదాం..

-ప్రిన్సిపాల్ డాక్టర్ శర్వాణి



**కల్వకుర్తి, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శర్వాణి ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో విద్యార్థులకు విద్యను నాణ్యతతో పాటు అన్ని కళాశాలను అభివృద్ధి పర్చాలని వారు కోరారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు శాతాన్ని,విద్యార్థుల సంఖ్యను పెంచడం,పోటీ పరీక్షల్లో విద్యార్థులను సన్నద్ధం చేయడం,బోధనలో అధ్యాపకుల సహకారం వంటి పలు అంశాలను చర్చించారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ అంజయ్య, కృష్ణయ్య, రవి, ఉదయ్, రాములు అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు రాపోలు లింగస్వామికి ఉగాది పురస్కారం




**ఎల్‌బీ నగర్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉగాది పండుగను పురస్కరించుకొని, పలు మీడియా సంస్థల ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం గురువారం సికింద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నల్గొండ జిల్లా మునుగోడు మండలం కోతులారం గ్రామానికి చెందిన రాపోలు లింగస్వామి, ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తూ, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా, ఒక దినపత్రికలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. సామాజిక కార్యకర్తగా విశేష సేవలు అందించిన లింగస్వామికి 'తెలుగు ఉగాది బిజినెస్ ఇన్ఫ్లూ యెన్సర్స్ అవార్డు 2025' వరించింది. ఈ సందర్భంగా, రాపోలు లింగస్వామి జర్నలిస్టుగానే కాకుండా సామాజిక సేవలలో చేసిన విశేష కృషిని గుర్తిస్తూ, ఉత్తమ జర్నలిస్టుల కోటాలో పురస్కారాలు అందించారు. అవార్డు గ్రహీత తన సేవలను గుర్తించి ఈ ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందించిన నిర్వాహకుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాపోలు లింగస్వామి మాట్లాడుతూ, ఈ పురస్కారం తన కృషికి గుర్తింపుగా రావడం గర్వంగా ఉందని, తన బాధ్యతలను మరింత నిబద్ధతతో కొనసాగిస్తానని అభిప్రాయపడ్డారు.

## ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా యాదిలాల్ ఎన్నిక



**ఆమనగల్లు, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం, ఆమనగల్లు కోర్టు ఆవరణలో సీనియర్ న్యాయవాది మరియు మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ పర్యవేక్షణలో న్యాయవాదులు సమావేశమై అసోసియేషన్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. కొనాపూర్ గ్రామానికి చెందిన అండేకార్ యాదిలాల్ అధ్యక్షునిగా ఎన్నికవగా, ఉపాధ్యక్షులుగా ఏ. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దుడు ఆంజనేయులు యాదవ్, సంయుక్త కార్యదర్శిగా ఎం. విజయ్ కుమార్, కోశాధికారిగా కొప్పు కృష్ణ, లైబ్రేరియన్‌గా వస్పుల మల్లేశ్ నాయకులుగా బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల అనంతరం కొత్త కమిటీకి ఎన్నిక పత్రాలను అందజేసిన తర్వాత బార్ అసోసియేషన్ సభ్యులు వారిని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, అసోసియేషన్‌కు నూతన దిశను అందించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ శర్మ, జగన్ మల్లే గౌడ్, సుధాకర్ రెడ్డి, వెంకట్ గౌడ్, మల్లేశ్, శ్రీను, మురళీ తదితరులు పాల్గొని, కొత్త కమిటీకి తమ మద్దతు ప్రకటించారు.

## వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడండి

- తాండ్ర రవీందర్



**యాచారం,మార్చి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలంలో ఉన్న 24 గ్రామ పంచాయతిలలో వేసవి కాలాన్ని దుష్టిలో పెట్టుకొని బోరు మోటార్లు బోరు బావులు బాగుచేయించి గ్రామాలలో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ మంచి నీటిని అంతరాయం లేకుండా సరఫరా చేసే విదంగా పంచాయతీ కార్యదర్శులను, మిషన్ భగీరథ సిబ్బంది ని ఆదేశించాలని కోరుతూ యాచారం యాచారం మండలం బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ యం నరేందర్ రెడ్డీ కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు గోగికర్ రమేష్, గోరిగే బీరప్ప, నడుకుడి కృష్ణ,పల్లపు నరేష్, నారిమల్ల రమేష్, సాటు మల్లేష్, పత్తి రాజు, పెద్దులు, కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి పండగలు ప్రతీకలు

-ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు,మార్చి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మతసామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరఫున పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదులో, ప్రభుత్వం తరఫున సహారా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పండ్లను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు హిందూ ముస్లిం తేడా లేకుండా ఇలాంటి పండుగలు కలిసి జరుపుకోవడం ఐక్యతకు నాందిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు సిపిఐ డిమాండ్

**కుత్బుల్లాపూర్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్ మరియు గాజులరామారం సర్కిల్లో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ ఆదాయానికి గండిపెడుతున్నాయని, వీటిని వెంటనే అరికట్టాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. మున్సిపల్ పర్మిషన్ కంటే ఎక్కువ అంతస్తులు నిర్మించడం, రోడ్లపైకి స్లాబులు వేసి వాహన సదుపాయాలకు ఆటంకం కలిగించడం వంటి సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ



విషయమై మున్సిపల్ డిప్యూటీ కమిషనర్లకు వినతిపత్రాలు అందజేసిన సిపిఐ నాయకత్వం, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది.
అక్రమాలను పట్టించుకోకపోతే అధికారులపైనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని సిపిఐ హెచ్చరించింది. ప్రజల ఆదరణతో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు కృషి చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో హరినాథ్ రావు, శ్రీనివాస్, సహదేవరెడ్డి, బాబు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.


**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# మహిళా సంఘాల ద్వారా ప్రతి మండలానికి ఒక స్వయం ఉపాధి యూనిట్

-మహిళా సంఘాలను ప్రోత్సహించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ,మార్చి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి జిల్లామహిళా సంఘాల ద్వారా ప్రతి మండలానికి ఒక స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను సూచించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఏ.పి.యం లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల స్వయం ఉపాధి, సాధికారత కొరకు ఎన్నో పథకాలు అమలు చేస్తూ మహిళా సంఘాలకు చెయుతనిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని వనపర్తి జిల్లాలోని ప్రతి మండలంలో స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పే విధంగా మహిళా సంఘాలను ప్రోత్సహించాలని ఎ.పి.యం లను ఆదేశించారు. పెట్రోల్ బంక్, గోదాములు, రైస్ మిల్లు లేదా మరేదైనా వ్యాపారం మొదలు పెట్టే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు వస్తె జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారాలు అందిస్తామని అవసరమైతే శిక్షణ సైతం ఇప్పిస్తామని తెలియజేశారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అత్యధికంగా ఐకెపి వారికి కేటాయిస్తామని తెలియజేశారు కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా ఉండేందుకు ఏఈవోల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ఈ శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఈసారి మంచి నాణ్యమైన గన్ని బ్యాగులు అందజేస్తామని తెలియజేశారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వారిలో చనిపోయిన వారి స్థానంలో జీవించి ఉన్న వారి భాగస్వామికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడంలో అలసత్వం వద్దని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 451 మంది మరణించిన వృద్ధాప్య పెన్షన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గ్రామం వారిగా వారి వివరాలు సేకరించి, మరణ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, భాగస్వామి బ్యాంక్ ఖాతా ఎంపీడీవో కార్యాలయంలో అందిస్తే ఏప్రిల్ 10 లోగా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని సూచించారు. వచ్చే విద్య సంవత్సరానికి పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు మహిళా సంఘాలకు ఆర్డరు ఇవ్వడం జరిగిందని, ఏ పాఠశాల విద్యార్థులకు ఎవరు బట్టలు కుట్టాలో మ్యాచింగ్ బ్యాచింగ్ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి కొలతలు తీసుకొని విద్యార్థికి సరిపోయిన విధంగా బట్టలు కుట్టేవిధంగా చూడాలని సూచించారు. జూన్ 2 లోగా కనీసం ఒక జత యూనిఫారం సిద్ధం అయ్యే విధంగా చూడాలని సూచించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య పిడి డిఆర్డిఏ ఉమాదేవి డిపిఎం అరుణ ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని పోస్ట్ కార్డ్ ద్వారా విజ్ఞప్తి



**కల్వకుర్తి, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు,జిల్లెల మాజీ సర్పంచ్ ఎనుముల జంగయ్య శుక్రవారం కల్వకుర్తి పట్టణ పోస్టాఫీస్ కార్యాలయంలో పోస్ట్ కార్డ్ పై పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాసి సీఎం రేవంత్ రెడ్డికి అందేలా సచివాలయానికి పోస్ట్ చేశారు. మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు వారి కాల వ్యవధి లో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి కి చేరేలా పోస్టుమాన్ కు కార్డులను అందజేశారు. అందించిన వారిలో అంజియాదవ్,యాదగిరి,శేఖర్, బాలు తదితరులు ఉన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి విన్నపం

**హైదరాబాద్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వైద్య ఆరోగ్యశాఖలో అమలవుతున్న అనర్థక విధానాలు ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత, ఈ శాఖపై మంత్రి అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీనియర్ నాయకుడిగా తన అనుభవాన్ని ప్రదర్శించాలనే ఉద్దేశంతో, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు భావిస్తున్నారు. జీవో 317 కారణంగా, కుటుంబాలకు 500-600 కిలోమీటర్ల దూరంలో బదిలీ చేయబడిన ఉద్యోగులు, వర్క్ ఆర్డర్లు లేదా డెప్యుటేషన్ ద్వారా అనుకూలమైన చోట పనిచేస్తున్నప్పటికీ, వాటిని రద్దు చేయడం వల్ల ఉద్యోగులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చర్యల కారణంగా, ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించలేకపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎన్‌హెచ్‌ఎం విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్యాడర్ ఫిక్సేషన్ ఇంకా జరగలేదు. కనీస బేసిక్ పే కూడా అందించకపోవడం, అనేక సమస్యలతో వీరు కొట్టుమిట్టాడుతుండడం గమనార్హం. హెల్త్ డైరెక్టర్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌ల అధికారాలను హరించడం, రాష్ట్ర ఉన్నతాధికారులను నిర్వీర్యం చేయడం వంటి చర్యలు ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. అబస్ అటెండెన్స్ విధానం కూడా తీవ్ర విమర్శలకు గురవుతోంది. సరైన ట్రాన్స్‌పోర్టేషన్ సౌకర్యాలు లేకుండా, ఇంటర్నెట్ సిగ్నల్స్ లేని మారుమూల గ్రామాల్లో పేదలకూ ఆరోగ్య సేవలు అందిస్తున్న పారామెడికల్ సిబ్బందిని అటెండెన్స్ వేయమని ఆదేశించడం పూర్తిగా అనర్థకమని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో, వైద్య ఆరోగ్యశాఖకు సరైన మార్గదర్శకత్వం అవసరమని, మంత్రికి సంతృప్తికరమైన శాఖ కేటాయించి, ఈ శాఖకు మంచి వైద్యం చేయాలని ఉద్యోగులు విన్నవిస్తున్నారు.

# సంచలనాత్మక హత్య కేసు చేదించిన పోలీసులు




**కుత్బుల్లాపూర్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కుత్బుల్లాపూర్‌లో సంచలనం రేపిన మహిళ హత్య కేసును సనత్నగర్ పోలీసులు సమర్థవంతంగా చేదించారు. ఈ కేసు క్రైమ్ నంబర్ 175/2025 యూ/ ఎస్ 103 (1) బిఎన్ఎస్ 2023 కింద నమోదు చేయబడింది. బాధితురాలిని రోడ్ సైడ్ వద్ద నగ్న స్థితిలో శవంగా గుర్తించిన వివరాల నుంచి మొదలైన ఈ కేసు, దర్యాప్తు ద్వారా ముఖ్యనిందితుడి అరెస్ట్‌తో ముగిసింది. మార్చి 26, 2025 రాత్రి 10:50 గంటలకు డయల్ 100 ద్వారా ఫిర్యాదు అందింది. ఎర్రాగడ్డలోని సబా రిఫ్రిజరేషన్ వర్క్స్ యజమాని షేక్ నయీమ్, తన దుకాణానికి ఎదురుగా రోడ్ సైడ్ వద్ద మహిళ శవం కనిపించినట్టు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఈ సంఘటన ఎర్రాగడ్డ ఫ్లైఓవర్ కింద KGN పౌల్ట్రీ షాప్ సమీపంలో చోటుచేసుకుంది. విచారణలో, బాధితురాలు మరియు ఒక తెలియని వ్యక్తి ఘటనా స్థలంలో సాయంత్రం గడిపినట్లు తేలింది. నిందితుడు మహిళపై దాడి చేసి, అక్కడే వదిలి పారిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. సనత్నగర్ పోలీసులు ఈ కేసు దర్యాప్తును చేపట్టి నిందితుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుడిని కొమ్మరాజు కనకరాజు గా గుర్తించి, మార్చి 28 ఉదయం అరెస్ట్ చేశారు. నిందితుడు ఇంతకుముందు కూడా క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. హత్యకేసులో ఆయన తన నేరాన్ని ఒప్పుకున్నారు. సాక్ష్యాలతో సహా నిందితుడి అరెస్ట్ ప్రశంసలు అందుకుంది. డిసిపి బాలనగర్ శ్రీ సురేష్ కుమార్, అదనపు డిసిపి సత్యనారాయణ, ఎసిపి హనుమంతరావు వంటి ఉన్నతాధికారులు సనత్నగర్ పోలీసుల దర్యాప్తు పనితీరును ప్రశంసించారు. హత్య కేసు పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన పోలీసు బృందానికి ప్రత్యేక రివార్డులు అందించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇదేవిధంగా, మరణించిన మహిళ వివరాలను గుర్తించేందుకు పోలీసు అధికారులు ప్రజల సహకారాన్ని కోరారు. బాధితురాలిని గుర్తించేందుకు మరింత విచారణ కొనసాగుతోంది.

# విద్యను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలి!

-ప్రైవేటు విద్యా వ్యవస్థను రద్దు చేయాలి!!
-కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి!!!-. టిపిటిఎఫ్...




**హైదరాబాద్, మార్చ్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో ప్రస్తుత విద్యారంగ పరిస్థితుల పై తెలంగాణ శాసన మండలిలో చర్చ జరగడం సంతోషకరం. విద్యా నాణ్యతలో వెనుకబడి ఉన్నామని, విద్యారంగం సంక్షోభంలో ఉన్నదని ఒకవైపు మాట్లాడుతూనే మరొకవైపు విద్యారంగానికి నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి కేటాయిస్తామన్న 15% నిధులను బడ్జెట్లో కేటాయించకుండా కేవలం 7.57శాతం నిధులు కేటాయించడం వల్ల విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుంది. అనివార్యంగా ప్రైవేటు పాఠశాలల వైపు ప్రజలను మళ్లించడమే అవుతుంది. 100 ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్‌ల ఏర్పాటు కోసం విద్యాశాఖకు కేటాయించిన బడ్జెట్లో సగం నిధులను కేటాయించి రాష్ట్రంలో ఉన్న 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో, 1,023 రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మరియు ఆ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం గాలికి వదిలేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పాలకులు విద్యారంగానికి చాలా తక్కువగా నిధులను రాష్ట్ర బడ్జెట్లో కేటాయించడం వల్లనే మన రాష్ట్రం, ప్రభుత్వ బడుల వసతుల కల్పనలో దేశంలో 32వ స్థానంలో, సమర్థవంతంగా బడుల నిర్వహణలో దేశంలో 27వ స్థానంలో ఉన్నది. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక గది ఒక టీచర్ను కేటాయించకపోవడం, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమించకపోవడం, పదుల సంవత్సరాలుగా ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్ అపరిష్కృతంగా ఉండడం వల్ల విద్యాశాఖలో ఎంతో ప్రాధాన్యత ఉన్న పర్యవేక్షణ పోస్టులను ప్రభుత్వము భర్తీ చేయకపోవడం వల్ల, పాఠశాలలలో ఎల్లప్పుడు ఉపాధ్యాయుల కొరత లేకుండా ఒక నిర్దిష్టమైన ఉపాధ్యాయ నియామకాలు, బదిలీలు, ప్రమోషన్ల ప్రణాళికలు రూపొందించకపోవడం వల్ల, పాఠశాలలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకుండా సరైన పద్ధతిలో పాఠశాలలకు నిధులు కేటాయించకపోవడం వల్ల విద్య నాణ్యతలో వెనుకబడి ఉన్నామన్నా విషయాన్ని ప్రభుత్వ పాలకులు గుర్తించాలి. ప్రభుత్వం విద్యారంగంలో తీసుకువస్తున్న అస్తవ్యస్త విధానాల వల్ల ప్రభుత్వ విద్య పట్ల సమాజానికి విశ్వాసం సన్నగిల్లి ప్రభుత్వ పాఠశాలల్లో రోజుకు రోజు సంఖ్య తగ్గుతూ వస్తున్నది. ప్రభుత్వం సంఖ్య తగ్గడానికి గల కారణాలను విశ్లేషించకుండా తక్కువ సంఖ్య ఉన్న బడులను మూసివేసే ప్రయత్నం చేస్తూ మండలానికి రెండో మూడో పాఠశాలలను మాత్రమే కొనసాగించే ప్రయత్నం చేయడమనేది ప్రైవేటు వ్యవస్థను బలోపేతం చేయడానికే ఉపయోగపడుతుంది. పేద పిల్లల విద్య పట్ల ప్రభుత్వ బడుల పరిరక్షణ పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లయితే విద్యారంగ ప్రక్షాలనకు పూనుకొని ప్రైవేటు విద్యా వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని టిపిటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ ఆధీనంలో వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న వివిధ రకాల పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలి. ఒక ఆవాస ప్రాంతంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ఆవాస ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బడిలోనే చదివే విధంగా నైబర్‌హుడ్ పాఠశాలలను ఏర్పాటు చేసి, కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. కామన్ స్కూల్ విద్యా విధానం ద్వారా మాత్రమే విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందుతుంది. దీని వల్ల ఒక్క ఉపాధ్యాయుని పిల్లలే కాకుండా ఉద్యోగుల, ప్రజా ప్రతినిధుల మరియు ప్రజలందరి పిల్లలు ఒకే దగ్గర చదువుకునే వాతావరణం ఏర్పడుతుంది. తద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగుల మరియు ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని టిపిటిఎఫ్ భావిస్తున్నదని టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు
సి. హెచ్. అనిల్ కుమార్,నన్నెబోయిన తిరుపతి స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలో నూతనోత్సాహం

- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు భారీగా పదోన్నతులు
- గ్రామ పరిపాలన అధికారుల నియమకంతో రైతులకు చేరువైన రెవెన్యూ సేవలు
- ఇందులో భాగంగానే 10,954 మంది జీపీవోల నియామకం
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంను నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను లబ్ధిదారులకు అందించేందుకు మనందరం పునరంకితం కావాలి
- దేశ చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సృష్టించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి





**యాదాద్రి భువనగిరి, మార్చ్28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతోనే తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలో నూతనోత్సాహం వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులకు భారీగా పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. దీంతో క్రమంగా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఓ హెూటల్ లో జరిగింది. టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం కావడంతో పాటు రైతులకు గ్రామ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం ఆవుతాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సాదించుకున్నామన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

**క్షేత్రస్థాయికి రెవెన్యూ సేవలు..**

వాస్తవానికి గతంలో తెలంగాణ ప్రాంతంలో రెవెన్యూ వ్యవస్థ గ్రామ సచివాలయ కేంద్రంగా ఉండేది. భూ రికార్డులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే ఉండేవి. రైతులకు ఏ భూ సమస్య వచ్చినా గ్రామ స్థాయిలోనే పరిష్కారం అయ్యేది. కానీ ఎన్టీఆర్ ప్రభుత్వంలో రెవెన్యూ పరిపాలన సంస్కరణలతో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను మండల కేంద్రాలకు మార్చారు. తదనంతరం రాజశేఖర్ రెడ్డి మళ్లీ గ్రామ రెవెన్యూ వ్యవస్థ ను పునరుద్ధరించారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన భూ సంస్కరణలతో ఏకంగా భూ సమస్యల పరిష్కార వేదిక జిల్లా కేంద్రానికి చేరడంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం. అయితే తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మళ్లీ గ్రామీణ స్థాయి రెవెన్యూ వ్యవస్థ క్రమంగా బలోపేతం అవుతుందని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు...**

దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ జరిగిందన్నారు. అలాగే ఆప్షన్ల పద్ధతిలో జీపీవో నియామకం చేయడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలన్నారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. అలాగే 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు. అయితే ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రముఖ వాగ్గేయకారుడు, తెలంగాణ ఉద్యకారుడు ఏపూరి సోమన్న ఆట, పాటలు సభికులను ఉత్సాహపర్చాయి. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, కోశాధికారి మల్లేశం, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎస్డీసీ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, టీజీటీఏ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జీ. దశరథ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్. అమీన్ సింగ్, జనరల్ సెక్రటరీ బి. రామకృష్ణ రెడ్డి, యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ జిల్లా తహసీల్దార్లు, టీజీఆర్ఎస్ఏ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎస్. కుమార్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎం. రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ బి.కట్లమయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కె. వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. పల్లవి ఉమ్మడి జిల్లాల నుండి తరలివచ్చిన రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## సూరలక్ష్మి కాటన్ మిల్‌లో పర్యటించిన ఐఎన్టీయూసి నాయకులు




**ఆమనగల్ మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సూరలక్ష్మి కాటన్ మిల్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఐఎన్టీయూసి (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ముందు అడుగులు వేసింది. కార్మికుల సమస్యలను తెలుసుకుని, త్వరలోనే రాష్ట్రస్థాయి బృందం వచ్చి వాటిని పరిశీలించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంగళి ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసి ప్రతినిధులు మిల్లును సందర్శించి కార్మికులతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను వివరించారు. వేతనాల పెంపు, పనివేళల నియంత్రణ, ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, శ్రేయస్సు కల్పన వంటి అంశాలను వారు ప్రధానంగా ప్రస్తావించారు. కార్మికుల సమస్యలను పరిశీలించిన అనంతరం ఎంగళి ప్రసాద్ మాట్లాడుతూ, “త్వరలోనే రాష్ట్రస్థాయి బృందాన్ని పంపించి సమస్యలను ప్రామాణికంగా పరిశీలిస్తాం. వాటి పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తాం” అని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ పరిణామం మిల్ కార్మికుల్లో ఆశాభావం కలిగించింది.

## కేంద్ర మంత్రి కుమారస్వామితో ఎంపీ వద్దిరాజు భేటీ..



**న్యూఢిల్లీ,మార్చ్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డి.కుమారస్వామితో శుక్రవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర పార్లమెంటులోని మంత్రి ఛాంబర్ లో ఆయన్ను కలిసి ఆదిలాబాద్ వద్ద ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా నెలకొల్పిన ఈ పరిశ్రమ కొన్నేళ్లుగా మూతపడడంతో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు.ఈ విషయమై మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన కార్మిక నాయకులతో కూడిన ఒక ప్రతినిధి బృందం వచ్చే నెల 2వతేదీన ఢిల్లీ వస్తున్నదని,వారు కలిసేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా, మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి సన్నాహక సమావేశం



**కుత్బుల్లాపూర్, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశం ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగింది. ఈ కార్యక్రమం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహించబడుతోంది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి సూచనలతో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. సన్నాహక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, భూపతిరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌదర్పల్లిలో సుంకిరెడ్డి సహకారంతో ఆర్వో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

**వెల్దండ, మార్చి 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** చౌదర్పల్లి గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రూ. 70,000 వెచ్చించి ఆర్వో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. గత వారం రోజులుగా పనితీరును కోల్పోయిన ప్లాంట్ కారణంగా, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న ఆయన, పునరుద్ధరణ పనులు తక్షణమే ప్రారంభించారు. ఈ సందర్భంగా, రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,



గ్రామాభివృద్ధి తమకు ప్రధాన లక్ష్యమని, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. ఆయన ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ప్రతిపాదించారు. గ్రామస్తుల హర్షానికి కారణమైన ఈ పునరుద్ధరణ పనులకు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి గ్రామం నుండి వెంకటయ్య, చంద్రశేఖర్, కొండల్, మల్లయ్య, బాలరాజు, శ్రీశైలం, ప్రతాపరెడ్డి, రంజాన్, రామదాసు, స్వామి తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆర్వో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణతో తాగునీటి సమస్య పరిష్కారమై, గ్రామ ప్రజలకు త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. గ్రామాభివృద్ధిపై ఎల్లప్పుడూ దృష్టి ఉంచుతామని రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.



# చీరకట్టులో అందంగా ఆషికా..

అందాల ముద్దుగుమ్మ ఆషికా రంగనాథన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. చేసింది రెండు మూడు సినిమాలే అయినా, ఈ అమ్మడు క్రేజ్ మాత్రం స్టార్ హీరోయిన్ రేంజ్‌లో ఉంటుంది. అంతలా యూత్ ఫేవరేట్ అయిపోయింది ఈ చిన్నది.నందమూరి కళ్యాణ్ రామ్ నటించిన అమిగోస్ చిత్రం ద్వారా తెలుగు అభిమానులకు పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. ఈ మూవీలో ఈ అమ్మడు తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత నా సామిరంగ, మిస్ యూ వంటి సినిమాలతో అభిమానులను పలకరించిందిఇక ఈ బ్యూటీ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయం అందుకోకపోయినా, ఆషికా రంగనాథ్ మాత్రం మంచి ఫేమ్ సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తెలుగులో స్టార్ హీరోల సినిమాలో ఆఫర్స్ కోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫొటోలతో కుర్రకారును మాయ చేస్తూనే ఉంటుంది. తాజాగా ఈ చిన్నది చీరకట్టులో తన అభిమానులను ఆకట్టుకుంది.శారీలో ట్రెడిషినల్‌గా చూడటానికి అచ్చం తెలుగు అమ్మాయిలా చాలా ముద్దుగా కనిపిస్తుంది ఆషికా. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. చీరలో బ్యూటిఫుల్‌గా ఉన్నావు, నీ స్మైల్‌తో చంపకు పిల్లా అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.




# అజయ్ దేవగన్ 'రైడ్ 2' టీజర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మొదట ఫిబ్రవరి 21 2025 మహాశివరాత్రి కానుకగా విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అనుకొని కారణాల వలన వాయిదా పడింది. తాజాగా ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందంఇన్‌కమ్ టాక్స్‌లో సీనియర్ అధికారి అయిన అమయ్ పట్నాయక్ (అజయ్ దేవగణ్) అటు రాజకీయ నాయకులతో పాటు బిజినెస్ మ్యాన్‌ల ఇంటిపై రైడ్‌లు చేస్తూ కంటిమీద కునుకులేకుండా చేస్తుంటాడు. అయితే అమయ్ పట్నాయక్‌కి ఒక రాజకీయ నేత ఇంటిపై ఐటీ రైడ్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశం వస్తుంది. ఈ క్రమంలోనే రైడ్ చేయడానికి ఇంటికి వెళ్లిన తర్వాత ఏం జరిగింది అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది.



# పెళ్లి వార్తలపై స్పందించిన ప్రభాస్ టీమ్

హైదరాబాద్‌కు చెందిన ఓ అమ్మాయితో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వివాహం జరగబోతోందని వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. నగరంలోని ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తెతో ప్రభాస్ వివాహం ఖరారైందని, త్వరలోనే ఆ వేడుక జరగనుందని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. బాలకృష్ణ నిర్వహించిన 'అన్ స్టాపబుల్' షోలో రామ్ చరణ్ చేసిన వ్యాఖ్యలను కూడా నెటిజన్లు ఈ విషయంతో ముడిపెడుతున్నారు. గణపవరం గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రభాస్ వివాహం చేసుకోబోతున్నాడని రామ్ చరణ్ ఆ షోలో చెప్పిన మాటలు సత్యమవుతున్నాయని, ఆ అమ్మాయి కుటుంబం ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిందని, ఇరు కుటుంబాలు ఈ వివాహానికి సమ్మతించాయని పోస్టులు వైరల్‌గా మారాయి.అయితే ఈ వార్తలపై ప్రభాస్ టీమ్ తాజాగా స్పందించింది. ప్రభాస్ వివాహం గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన బృందం స్పష్టత ఇచ్చింది. ఇటువంటి పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది. ఏదైనా అధికారిక సమాచారం ఉంటే తామే స్వయంగా ప్రకటిస్తామని పేర్కొంది. ప్రస్తుతం 54 ఏండ్ల వయసు ఉన్న ప్రభాస్ పెళ్లి కోసం ఆయన అభిమానులతో పాటు కుటుంబం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. త్వరలోనే ప్రభాస్ వివాహం జరుగుతుందని ఆయన పెద్దమ్మ శ్యామలాదేవి కూడా ఇటీవల వెల్లడించారు. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజాసాబ్', 'ఫౌజీ' చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సినిమా చిత్రీకరణ ప్రారంభం కావచ్చని సమాచారం.



# నా డ్రీమ్ డైరెక్టర్ ఆయనే..

భారతీయ సినిమాలో డ్రీమ్ డైరెక్టర్లనగానే ప్రముఖంగా వినిపించే పేర్లు.. మణిరత్నం, రాజమౌళి, సంజయ్‌లీలా భన్సాలీ, శంకర్. ఈ నలుగురి సినిమాల్లో నటించాలని హీరోహీరోయిన్లు పలవరిస్తుంటారు. ఇటీవల కమల్ ముద్దుల తనయ శ్రుతీహాసన్ కూడా తన కలల దర్శకుడి పేరు వెల్లడించారు. అయితే.. పైన పేర్కొన్న లిస్ట్‌లో ఆ దర్శకుడు లేడు. ఇంతకీ ఆ డైరెక్టర్ ఎవరనుకుంటున్నారు? అతనే లోకేష్ కనకరాజ్. ఖైదీ, విక్రమ్, లియో సినిమాలతో బాక్సాఫీస్ దుమ్ము దులిపిన లోకేష్ కనకరాజ్ తన డ్రీమ్ డైరెక్టర్ అని శ్రుతీ హాసన్ చెప్పారు.ఆయన దర్శకత్వంలో నటించాలనేది తన కల అని. ఆ కల 'కూలీ' సినిమాతో నెరవేరినందుకు సంతోషంగా ఉందని శ్రుతీహాసన్ ఆనందం వ్యక్తం చేశారు. ' 'విక్రమ్' సినిమా చూసినప్పుడు నేను పొందిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. అప్పాని నేను ఎలా చూడాలనుకున్నానో.. ఆ సినిమాలో అలా కనిపించారు. అప్పాను హ్యాండిల్ చేయడం ఇప్పటి దర్శకులకు కష్టమైపోతున్నదని బాధ పడేదాన్ని. విక్రమ్'తో ఆ బాధ తీరిపోయింది. రాబోతున్న 'కూలీ'లో రజనీ అంకుల్ కొత్త అవతారాన్ని చూస్తారు. ఇందులో నా పాత్ర గురించి నేను మాట్లాడను.. అది సస్పెన్స్..' అంటూ చెప్పుకొచ్చింది శ్రుతి హాసన్. నిజానికి 'కూలీ' కంటే ముందు లోకేష్ దర్శకత్వంలో ఓ రొమాంటిక్ యాడ్ షూట్‌లో నటించారు శ్రుతిహాసన్. ఆ యాడ్ షూట్ తర్వాత వారిద్దరూ రిలేషన్‌లో ఉన్నట్టు వార్తలు కూడా వచ్చాయి.